క్లుప్తంగా

సామూహిక కుంకుమార్చన

మధురపూడి: కాపవరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. 108 జంటలు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పూజా సామగ్రిని ఆలయ కమిటీ ఏర్పాటు చేయడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జోరున వర్షం

మధురపూడి: కోరుకొండ మండలంలో బుధవారం జోరున వర్షం కురిసింది. వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

సీఐగా బాధ్యతల స్వీకరణ

పెదపూడి: అనపర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా వీఎల్‌వీకే సుమంత్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకూ ఏలూరులో ఆయన సీఐగా పనిచేసి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేసిన శివగణేష్ వీఆర్‌కు వెళ్లారు. సుమంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవన్నారు.

గ్రామాభివృద్ధిపై అవగాహన పెంచుకోవాలి



ఎంపీపీ తులసి

పెదపూడి: పంచాయతీ రాజ్ చట్టం, విధులు, విధానాలు, గ్రామాభివృద్ధిపై వార్డు సభ్యులు అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ కేతా తులసి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి అంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఎంపీడీఓ నరేంద్రరెడ్డి, ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పి.గంగాధర్, రిసోర్స్ పర్సన్లు మన్యం శ్రీనివాసు చౌదరి, ఉషారాణి, ఎస్.నాగేంద్ర, సూర్యలక్ష్మి, తరుణ్, ఎస్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రంలో 431 మందికి వైద్య పరీక్షలు



రామ్మోహనరావు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న జక్కంపూడి రాజా

రాజానగరం: దివంగత నేత, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా బుధవారం పుణ్యక్షేత్రం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ప్రారంభించారు. జక్కంపూడి రామ్మోహనరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో సుమారు 431మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం జరిగిన సభలో రాజా మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధన కోసం తమ కుటుంబమంతా పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఆయన పేరుతో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా గ్రామ గ్రామాన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, ఇప్పటి వరకు సుమారు 10 వేల మందికి వైద్య సేవలందించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, సర్పంచ్ మరుకుర్తి వెంకటేశ్వర్రావు, మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు గంగిశెట్టి సోమేశ్వర్రావు, అడబాల చినబాబు, పేపకాయల ఈశ్వర్రావు, పేపకాయల రాంబాబు, కందుల శ్రీనాథ్, కర్రి వీరబాబు, పలివెల అంజి, పలివెల వెంకట్రావు, రామకృష్ణ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో వరిలో తెగుళ్ల నివారణ

మధురపూడి: వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలతోనే తెగుళ్లను నివారించవచ్చని జిల్లా ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. బుధవారం కోరుకొండ మండలం నర్సాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన స్వార్వాలో పీఎల్‌ఏ–1100, పీఆర్ 126, సంపద స్వర్ణ వంటి రకాల్లో ఎండాకు తెగులు సోకిందన్నారు. వ్యవసాయ శాఖ ఏడీ బీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ చీడపీడల నివారణను వివరించారు. నేల పరీక్ష ఆధారిత పోషక యాజమాన్యం పాటించాలన్నారు. బ్యాక్టీరియా, ఎండాకు తెగులు నివారణ కోసం యాజయాన్య పద్ధతులను పాటించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. శ్రీనివాస్, డీఆర్‌సీ ఏడీ జయరామలక్ష్మి, కోరుకొండ అధికారి గౌరీదేవి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య సేవలు

సీతానగరం: స్థానిక పీహెచ్‌సీ వద్ద పీఎంఎస్‌ఎంఏ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఏసురాణి 46 మంది గర్భిణులకు బుధవారం వైద్య సేవలు అందించారు. సత్యసాయి సేవా విభాగం ఆధ్వర్యంలో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు.



పందలపాకలో పూజలు చేస్తున్న భవానీ మాలధారులు



తొస్సిపూడిలో సరస్వతీ పూజలు చేస్తున్న చిన్నారులు



అనపర్తి మార్కండేయపురంలో సరస్వతీ పూజల్లో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తున్న సత్తి ఆదిలక్ష్మి

విద్యాధినేత్రీ నమోస్తుతే..

- ఘనంగా శరన్నవరాత్ర ఉత్సవాలు
- సరస్వతీ మాతగా అమ్మవారు

పెదపూడి: విద్యాధినేత్రీ నమోస్తుతే అంటూ ఆ అమ్మవారిని భక్తులు కొలిచారు. చదువుల తల్లిని విద్యార్థులంతా పూజించారు. శరన్నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా సరస్వతీ మాతగా కనకదుర్గమ్మను అలంకరించారు. అనపర్తి గ్రామంలోని వీరుళ్లమ్మ తల్లి త్రిశక్తి పీఠంలో 7వ రోజు సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. సరస్వతీ దేవి పూజల్లో భారీ సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులకు పుస్తకాలు, పెన్నులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అందించారు. అలాగే అనపర్తి మార్కండేయపురంలోని పద్మావతీ భావనారుషి భద్రవతి ఆలయంలో నిర్వహించిన సరస్వతీ దేవి పూజల్లో ఆదిలక్ష్మి పాల్గొన్నారు. చిన్నారులకు ఆమె పుస్తకాలు, పెన్నులను బహూకరించారు. అనపర్తిలోని వీరుళ్లమ్మ అమ్మవారి దీపోత్సవ ఊరేగింపు ఆకట్టుకుంది. అమ్మవారికి 108 తామర పూలతో ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, పంచహారతి నిర్వహించారు. ఈ పూజల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.

బిక్కవోలు మండలంలో..

బిక్కవోలు: తొస్సిపూడి గ్రామంలోని కాలువ సమీపంలో అమ్మవారి ఆలయం వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు గొలుగూరి భారతి, మాజీ సర్పంచ్ తేతలి జగ్గిరెడ్డి పర్యవేక్షణలో సరస్వతీ పూజలు చేశారు. దాతల సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు తదితర సామగ్రి అందజేశారు. అనంతరం అన్న సమారాధన జరిగింది. సర్పంచ్ కొవ్వూరి సీతారత్నం, ఎంపీటీసీ సభ్యురాలు తేతల సుమ, వైఎస్సార్ సీపీ నాయకులు గొలుగూరి భామిరెడ్డి, ఎం.దుర్గారెడ్డి, జీఎస్ఎన్ రెడ్డి, తేతలి రామభద్రారెడ్డి పాల్గొన్నారు. కొమరిపాలెం కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి మూలా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పందలపాకలోని శ్రీదేవి ఆలయం వద్ద అర్చకుడు గరిమెళ్ల సత్య ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో సరస్వతీ పూజలు చేశారు. దాతలు కారంపూడి సతీష్, కన్నూరి గోవింద్ (గోపీ), ముల్లు చిట్టిబాబు సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ అందించారు.

ఘనంగా దుర్గమ్మ పడిపూజ

పందలపాక వెలమపేట రామాలయంలో శ్రీదేవి అమ్మవారి ఆలయం వద్ద దుర్గమ్మ తల్లి పడిపూజా కార్యక్రమం జరిగింది. అర్చకుడు గరిమెళ్ల సత్యప్రకాష్ రావు ప్రత్యేక పూజలు చేయగా, రుత్తల చంద్రశేఖర్, నిఖిల దంపతులు కలశస్థాపన పూజలు చేశారు. గురువు భవానీ పంపన గోవిందు ఆధ్వర్యంలో భవానీలు అమ్మవారి పడిపూజ చేశారు. అనంతరం దాతల సహకారంతో వడి ఏర్పాటు చేశారు. సర్పంచ్ సబ్బారపు పద్మావతి, కమిటీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



అనపర్తిలో దీపోత్సవ ఊరేగింపులో మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి

రంగంపేట: శరన్నవరాత్ర మహోత్సవాలో ఏడవ రోజైన బుధవారం రంగంపేటలో దేవీ సెంటర్, ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో అమ్మవార్ల సరస్వతీ దేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు, భవానీ మాలధారులు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. చంద్రేడు కాత్యాయనీ సమేత చంద్రశేఖరస్వామి ఆలయం, శ్రీదేవి కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాల అనంతరం వెండి, బంగారు నగలతో అలంకరించారు. అనంతరం విద్యార్థులు సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. దొంతమూరులోని మెయిన్ రోడ్డు వద్ద విజయదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు జటప్రోలు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక సరస్వతీ పూజలు జరిగాయి. ఈలకొలను ముత్యాలమ్మతల్లి ఆలయంలో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. సామూహిక కుంకుమ, సరస్వతీ పూజలు చేశారు. వడిశలేరులోని ఏడీబీ రోడ్డు పక్కన విజయదుర్గమ్మ వారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భవానీ మాలధారులు, భక్తులు తరలివచ్చారు. వెంకటాపురం, దొడ్డిగుంట, సింగంపల్లి, కోటపాడు, ముకుందవరం తదితర గ్రామాల్లో కుంకుమ పూజలు, సామూహిక సరస్వతి పూజలు నిర్వహించారు.

పెదపూడి: సంపరలో విజయదుర్గమ్మ, జి.మామిడాడలో మణికంఠ స్వామి ఆలయం, పుట్టకొండలోని విజయదుర్గమ్మ, పెదపూడిలో దుర్గాదేవి ఆలయాల్లో సరస్వతీదేవి పూజలు చేశారు.

సరస్వతీదేవి అవతారంతో..

సీతానగరం: రఘుదేవపురం కోట దుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు. సుమారు 280 మంది చిన్నారులతో అక్షరాభ్యసం చేయించారు. రాపాక పంచాయతీ శ్రీరామనగరం శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. సింగవరం పంచాయతీ పరిధిలోని నాగరత్నం కాలనీ వద్ద ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు క్యూకట్టారు.

రాజానగరం: దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చక్రద్వారబంధం, దేవీచౌక్‌లో కొలువై ఉన్న దేవీ మాతను బుధవారం మూల నక్షత్రం కావడంతో సరస్వతీదేవిగా అలంకరించి, సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా దవులూరి పూసలరావు ఏటా ఇస్తున్న విధంగానే 250 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు రవికలను పంపిణీ చేశారు. అనంతరం నల్లమిల్లి సూర్యారావు సహకారంతో అన్నసమారాధన జరిగింది. రాజానగరంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో సరస్వతీమాతకు పూజలు చేశారు. పిల్లలకు అక్షరాభ్యసం చేశారు.



చంద్రేడులో సరస్వతీదేవిగా అమ్మవారు



వడిశలేరులో సరస్వతీ మాతగా విజయదుర్గమ్మ



రంగంపేటలో సరస్వతీదేవిగా అమ్మవారు



జి.మామిడాడ మణికంఠస్వామి ఆలయంలో సరస్వతి దేవి అవతారంలో కనక దుర్గాదేవి



సంపర విజయదుర్గా దేవి ఆలయంలో సరస్వతీదేవి పూజల్లో చిన్నారులు



రఘుదేవపురం కోటదుర్గమ్మ వారి ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

పంట నమోదు చేయించుకోవాలి

రంగంపేట: రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.శ్రీనివాసరావు సూచించారు. దొంతమూరు, వీరంపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంటలను పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడారు. ఏఓ మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న రైతులంతా సోషల్ ఆడిట్ లిస్టులో ఏవైనా తప్పిదాలు తెలియజేస్తే వాటిని సరిచేస్తామన్నారు. వరిలో పొటాష్ ఎరువును మొదట దఫాగా వేసుకోవాలన్నారు. ఎకరానికి 20 కిలోల చొప్పున వేయడం వల్ల పంటకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల నుంచి కాపాడుకోవచ్చన్నారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వడం వల్ల భూ యజమానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. దీనివల్ల కౌలు రైతులకు పంట నష్ట పరిహారం, రాయితీపై విత్తనాలు పొందడానికి ఉపయోగం ఉంటుందన్నారు. ఎలుకల నివారణలో భాగంగా నూకల్లో కలిపిన బ్రోమోడయోలిన్ మందును రైతులకు అందించారు. మండల ఉద్యాన శాఖ అధికారి అరవింద్ మాట్లాడుతూ పామాయిల్ మొక్కలు నూరు శాతం రాయితీపై అందిస్తున్నామన్నారు. డ్రిప్ మరియు స్ప్రింకర్లు రాయితీపై ఇస్తున్నామన్నారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ ప్రస్తుతం టోటల్ మిక్సిడ్ రేషన్, పశు కిసాన్ క్రెడిట్ కార్డు స్కీమ్స్ గురించి రైతులకు వివరించారు. అనంతరం రోటవేటర్లు, ఆయిల్ ఇంజిన్లు, తైవాన్ స్ప్రేయర్లు, బరకాలు వంటి యాంత్రీకరణ పరికరాలు వ్యక్తిగతంగా ఇవ్వాలని పలువురు రైతులు వ్యవసాయ అధికారులను కోరారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



దొంతమూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

పేదల గుండెల్లో పదిలం

దివంగత మంత్రి జక్కంపూడి రామ్మోహన్‌రావు 13వ వర్ధంతి

సీతానగరం: రాజకీయ చరిత్ర ఉన్నంత కాలం పేదల గుండెల్లో పదిలంగా ఉండే ఏకైక వ్యక్తి దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు అని వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, నాయకులు పోలినాటి ఈశ్వరుడు, మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసులు పేర్కొన్నారు. బుధవారం దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతిని నిర్వహించారు. సీతానగరం మదర్ థెరిసా సెంటర్‌లో పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌బాబు ఆధ్వర్యంలో జక్కంపూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు, ఉపసర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, వలవల సత్తిబాబు, వలీ, యలమాటి సురేష్, ఈత వీరబాబు, తోరం పోశియ్య, పెదపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. చినకొండేపూడిలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి, జక్కంపూడి రామ్మోహన్‌రావు విగ్రహాలకు నివాళులర్పించారు. ముదునూరి రామకృష్ణంరాజు, యర్రంశెట్టి బాబులు, చిడిపి బంగారయ్య పాల్గొన్నారు.



సీతానగరంలో జక్కంపూడి రామ్మోహన్‌రావు వర్ధంతి వేడుకలలో పార్టీ నాయకులు

జేఆర్ఎంకి ఘనంగా నివాళి

రాజానగరం: దివంగతనేత, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రగడ ఛక్రీ పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఇన్‌చార్జి సీఈఓ నియామకం

సీతానగరం: వెదుళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఇన్‌చార్జి సీఈఓను నియమించినట్టు ఏఆర్, అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జి కృష్ణమోహన్ బుధవారం తెలిపారు. వెదుళ్లపల్లి పీఏసీఎస్‌లో నగదు గల్లంతుతో సీఈఓ సురేంద్రతోపాటుగా గుమస్తా పోశియ్య, సేల్స్‌మేన్ భారతిలను సస్పెండ్ చేశారు. అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జి కృష్ణమోహన్ బుధవారం వెదుళ్లపల్లి పీఏసీఎస్‌ను సందర్శించారు. సస్పెండ్ అయిన వెదుళ్లపల్లి సీఈఓ సురేంద్ర జీరో క్యాష్ బ్యాలెన్స్‌తో రికార్డులను అప్పగించారు. ఎరువులను అప్పగించాల్సి ఉంది. కృష్ణమోహన్ విలేకరులతో మాట్లాడుతూ పీఏసీఎస్‌లో ఇన్‌చార్జి సీఈఓగా ఇనుగంటివారి పేట పీఏసీఎస్ సీఈఓ సంధ్యను నియమించామని, అలాగే బీసీసీబీ బ్రాంచి రిటైర్డ్ సూపర్‌వైజర్ గారపాటి రామారావును గుమస్తాగా నియమించామన్నారు. ఈనెల 15న డీఆర్ కార్యాలయంలో సస్పెండ్ అయిన ముగ్గురిపై సర్‌చార్జి ఎంక్వైరీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పీఏసీఎస్ సీఈఓలు మునగాల రామకృష్ణ, కాట్నం వెంకటేశ్వరరావు, పెన్మత్స సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

అందని పరిహారం

- రైతులకు సక్రమంగా అందని నష్టపరిహారం
- పంపిణీలో అవకతవకలు
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న కౌలు రైతులు

మధురపూడి: పాలకుల నిర్లక్ష్యం కారణంగా దేశానికి అన్నంపెట్టే అన్నదాతకు అన్యాయం జరుగుతోంది. రైతుల శ్రమ, పెట్టుబడి తగిన ప్రతిఫలం అందడం లేదు. నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీలు అందక ఇబ్బంది పడుతున్నారు. జూలైలో సంభవించిన వరదల కారణంగా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు నష్టపోయాయి. మెట్ట ప్రాంతాల్లోని పంటలు కూడా నాశనం అయ్యాయి. దీంతో జూలైలో ఎక్కువ మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదు. ఆగస్టు–సెప్టెంబర్‌లలో వచ్చిన వరదలకు ఆ మేరకు పంట నష్టం వచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం హెక్టారుకు రూ.25,000 చొప్పున ప్రకటించింది. దీంతో పెట్టిన పెట్టబడి రాక, నష్టాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంట పెట్టుబడి నిమిత్తం అప్పులపాలైన రైతులు మరింత దీన స్థితికి చేరారు.

నియోజకవర్గంలో నష్ట పరిహారం ఇలా..

రాజానగరం నియోజకవర్గంలో 1,014 మంది రైతులకు చెందిన 8,682.07 హెక్టార్ల విస్తీర్ణంలో సాగైన పంటకు నష్టం జరగగా రూ.17,266 కోట్ల నిధులు విడుదలయ్యాయి. రాజానగరం మండలంలో ఒక రైతుకు మాత్రమే నష్టపరిహారం నమోదైంది. అతనికి చెందిన 1.7ఎకరాల పంటకు గాను రూ.42,00 అందించనున్నారు. కోరుకొండ మండలంలో 566 మంది రైతన్నలకు చెందిన 329 హెక్టార్ల పంటకు నష్టం జరగగా రూ. 82,24,000 పరిహారం అందనుంది. సీతానగరం మండలంలో 443 మంది రైతులు సాగు చేసిన 352 హెక్టార్ల విస్తీర్ణంలో పంట నష్టం జరగగా రూ.88,01,000 పరిహారం దక్కనుంది. అంతేకాకుండా నలుగురు చెరకు రైతులకు చెందిన 8 హెక్టార్లకు రూ.1,99,000 పరిహారం విడుదలయ్యింది. మొత్తం 1,014 మంది రైతులకు రూ.17.266 లక్షలు పరిహారం అందనుంది. ఈ నగదు సంబంధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమవుతోంది. అయితే అందరికీ జమ కాకపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది.

పెరిగిన పెట్టుబడి

ధరలన్నీ పెరగడంతో సాగులో పెట్టబడి పెరిగింది. దీంతో రైతులకు వ్యవసాయం భారంగా మారింది. ఎకరం విస్తీర్ణంలో సాగు చేయడానికి రూ..30 వేలు ఖర్చవుతోంది. హెక్టారుకు రూ.75 వేలు ఖర్చువుతోంది. అయితే దీనికి తగ్గ లాభం మాత్రం అందడం లేదు. పూర్తిగా రైతులు నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వం రైతన్నల కష్టాన్ని గుర్తించడంలేదు.

బతికే దారిలేక..

కూటమి ప్రభుత్వం పరిహారం అందజేయడంలో అవకతవకలు జరుగుతున్నాయి. పంట నష్టాన్ని అంచనా వేయడం, పరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. పంట నష్టం అందకపోవడంతో పలువురు కౌలు రైతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కోరుకొండ మండలం దోసకాయల పల్లికి చెందిన సోమరాజు కష్టం పడి వేసుకున్న పంట నాశనం కావడంతో కనీసం పంట నష్టం కూడా అందకపోవడంతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ప్రస్తుతం రాజామహేంద్రవరం ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు.

నియోజకవర్గంలో అందనున్న పరిహారం వివరాలు

మండలం	రైతులు	నష్టం (హెక్టార్లలో)	పరిహారం (రూ.ల్లో)
రాజానగరం	1	1.07 ఎకరాలు	42,000
కోరుకొండ	566 మంది	329 హెక్టార్లు	82,24,000
సీతానగరం	443 మంది	352 హెక్టార్లు	88,01,000



శ్రీరంగపట్నంలో వరదలతో దెబ్బతిన్న వరి పంట



మునగాలలో గోదావరి ఎగపోటు నీటితో మునిగిన పంట పొలం



దోసకాయలపల్లిలో నీటమునిగిన కౌలు రైతు సాగు చేస్తున్న పొలం

జూలైలో ఎక్కువ నష్టం



పెట్టుబడికి తగ్గ ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. జూలైలో వచ్చిన వరదలకు పంట నష్టం ఎక్కువ జరిగింది. జూలై ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఇంత వరకూ ఆ ఊసే ఎత్తడం లేదు. రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. పెట్టుబడికి తగ్గట్టుగా పరిహారం ఇవ్వాల్సి ఉండగా, తూతూ మంత్రంగా పరిహారాన్ని ఇవ్వడం శోచనీయం.

– కర్రి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు, కోరుకొండ మండలం

రబీలో సాయం అందించాలి



ఖరీఫ్ సీజన్‌లో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే కార్యక్రమంలో భాగంగా రబీ సీజన్‌కు కూడా సహకారాన్ని కల్పించాలి. విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలి. గిట్టుబాటు ధరలు కల్పించాలి. సాగులో రైతన్నలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి

– తనకాల ప్రసాదు, రైతు నాయకుడు, శ్రీరంగపట్నం